www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
దసరా శుభాకాంక్షలు
శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 100 | నిజామాబాద్ సిటీ*
శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51
Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru


18న విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కళ్లకాంపౌండ్
-1995-
PRAVEEN JETTI
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU) , Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు FROM TEAM REWIND
IN THEATERS OCTOBER 18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
THE OBSERVER IS OBSERVED


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH
దసరా శుభాకాంక్షలు
లగ్గం
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KA PRODUCTIONS


విజయ దశమి శుభాకాంక్షలు
SRI VEDAKSHARA MOVIES
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
VEGESNA SATISH
CHINTHAPALLI RAMARAO


దసరా శుభాకాంక్షలు
THE DESTROYER


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
యుఫోరియా euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
దసరా శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 100

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51

నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru

గౌడ కులస్తులకు కిట్ల పంపిణీ


కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 11 : నిర్మల్ నియోజక వర్గంలో శిక్షణ పొందిన పలువురు గౌడ కులస్తులకు శుక్ర వారం ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి కట్టమయ్య రక్ష సేఫ్టీ కిట్లను అందజేశారు. స్థానిక బీజేపీ నాయకులు పాల్గొ న్నారు.

సోయాబీన్
కొనుగోలు కేంద్రం ప్రారంభం

సారంగాపూర్, అక్టోబరు 11 : మండల కేంద్రంలో గల రాజీవ్ కాటన్ మార్కెట్ యార్డ్‌లో కౌట్ల(బి) సొసైటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోయాబీన్ క్వింటాల్ ధర 4,892 ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఐరా నారాయణరెడ్డి, నాయకులు రాంశంకర్‌రెడ్డి, చంద్రప్రకాష్‌గౌడ్, గంగారెడ్డి, మధు, వీరయ్య, తిరుమల చారిలతో పాటు అధికారులు, రైతులు ఉన్నారు.



సిద్ధిదాత్రి రూపంలో బాసర అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో శుక్రవారం సరస్వతీ అమ్మవారు ఉత్సవాల్లో తొమ్మిదవ రోజు సిద్ధిదాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత తొమ్మిదవ శక్తి రూపం సిద్ధిదాత్రి. ఈమెను కొలి చిన భక్తులకు సర్వసిద్ధులు ప్రసాదిస్తుంది. ఈమె కరుణ వల్లే పార్వతీ దేవి శివుడిలో సగభాగం పొందినట్లు పురాణకథనం. ఈమె వాహనం సింహం. చతుర్భుజి, ఆమె కమలముపై ఆసీను రాలై ఉంటుంది.

యూబిట్ కాయిన్‌పై ఈడీ ఆరా


యూబిట్ కాయిన్ దందాలో అరెస్టయిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరే (ఫైల్)

- పూర్తి వివరాలు ఇవ్వాలంటూ ఎస్పీకి లేఖ
- దందా సూత్రధారులు, పెట్టుబడిదారుల్లో మళ్లీ ఆందోళన
- మలుపు తిగరనున్న చైన్ బిజినెస్ దందా

నిర్మల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాది కాలం నుంచి ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) పేరు చెబితేనే అక్రమార్కుల్లో హడ ల్ మొదలవుతున్న సంగతి తెలిసిందే. బడా వ్యక్తుల నుంచి సామాన్య వ్యక్తికి సైతం ఈడీ పేరు తెలిసిపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత కేసుతో ఈడీ పేరు సాధారణ జనానికి సుపరిచితమైంది. పట్టణం నుంచి పల్లె వరకు ఈడీ పేరు గుర్తెరగని వారు లేరంటే అతి శయోక్తి కాదు. ఈ క్రమంలోనే జిల్లాలో కొనసాగిన నకిలీ యూబిట్ కాయిన్ క్రిప్టో కరెన్సీ దందా అక్రమాలపై ఈడీ దృష్టి సారించడం కల కలం రేపుతోంది. నిర్మల్ జిల్లా కేంద్రంగా సాగిన ఈ అక్రమ చైన్ యూబిట్ కాయిన్ వ్యాపారంలో నిర్మల్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి పాటు తదితర జిల్లాల్లో అమాయకులైన చాలా మంది దాదాపు వంద కోట్ల రూపాయలను పెట్టుబడులుగా పెట్టారు. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, పోలీసు కానిస్టే బుళ్లు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, ఎక్సైజ్ ఎస్ఐ ఈ దందాలో స్టార్ మాస్టర్‌లుగా వ్యవహరించినట్లు పోలీ సులు ఇప్పటికే వెల్లడించారు. అలాగే నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఆధ్వర్యంలో ఈ దందాకు జిల్లాలో సూత్రధారులుగా వ్యవహరిస్తున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి జైలుకు పంపిన సంగతి తెలి సిందే. వీరందరికీ ఇటీవలే బెయిల్ లభించింది. అయితే కోట్ల రూపాయల్లో ఈ మోసపూరిత యూబిట్ కాయిన్ దందా వ్యవహారంపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌కు ఫిర్యాదులు అందినట్లు చెబుతు న్నాయి. దీని కారణంగానే మొత్తం యూబిట్ కాయిన్ దందా అక్రమాల కూపీ లాగేందుకు ఈడీ రంగంలోకి దిగబోతోంది. కాగా దీనికి సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందిం చాలంటూ జిల్లా ఎస్పీ జానకీ షర్మిలకు ఈడీ అధికారులు లేఖ రాయ డం కలకలం రేపుతోంది. ఈడీ నుంచి లేఖ అందినట్లు ఎస్పీ జానకీ షర్మిల ధృవీకరించారు.



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యూబిట్ కాయిన్ నిర్వాహకుని దృశ్యం (ఫైల్)

ఈడీ రంగ ప్రవేశంతో కలకలం

యూబిట్ కాయిన్ క్రిప్టో కరెన్సీ దందా అంతర్జాతీయస్థాయిలో సాగుతున్నట్లు నిర్ధారించిన ఈడీ మొత్తం ఈ దందా కూపీ లాగేందు కు రంగంలోకి దిగబోతోంది. ఇప్పటికే జిల్లా పోలీసులు ఎనిమిది మందిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌తో పాటు రిమాండ్ నివేదికలు వారి బ్యాంకు ఖాతాలు అలాగే నిందితులకు సంబంధించిన ఇతర అక్రమ వ్యాపార కార్యకలా పాలు వారి ఆర్థిక స్థితిగతులన్నింటినీ తమకు వివరించా లని ఈడీ జిల్లా ఎస్పీకి లేఖ రాసింది. అయితే ఈ వివరా లన్నింటినీ సేకరించిన అనంతరం ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) నమోదు చేసిన తరువాత ఇక పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టనున్నట్లు చెబుతున్నారు. మనీలాండరింగ్ కేసుగా పరిగణిస్తూ మొత్తం పకడ్బందీ దర్యాప్తు చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా కోట్ల రూపాయల వ్యాపారం చేసిన స్టార్‌హోల్డర్‌లు ఈ డబ్బునంతా డబ్బునంతా ఎక్కడ దాచి పెట్టారనే వివరాలను సేకరిం చనున్నట్లు సమాచారం. ఈడీ రంగంలోకి దిగగానే నింది తులందరినీ ఆదుపులోకి తీసుకొని వారి ఆస్తులు సైతం జప్తు చేసే అవకాశాలున్నట్లు చెబుతున్నారు.

స్టార్ హోల్డర్లే సూత్రధారులు

యూబిట్ కాయిన్ దందాలో రూ. పది లక్షల నుంచి రూ. పన్నెండు లక్షల పెట్టుబడులు పెట్టిం చిన వారికి ఈ యాప్ నుంచే వన్ స్టార్ గుర్తింపు లభిస్తుంది. అలాగే రూ. 25లక్షల పెట్టుబడి పెట్టించిన వారి కి టూ స్టార్స్, రూ. 50 లక్షలు పెట్టుబడి పెట్టించిన వారికి త్రీ స్టార్, రూ. 75లక్షలు పెట్టిస్తే ఫోర్ స్టార్, కోటి రూపాయల వరకు పెట్టుబడి పె ట్టిస్తే ఫైవ్ స్టార్ రెటింగ్‌లను ఆ సంస్థ కేటాయిస్తోంది. ఈ రేటింగ్ ఆధారంగా వారి యాప్‌లోని అకౌంట్‌లో ప్రతీరోజూ కమీషన్ రూపం లో పెద్దమొత్తంలో డబ్బులు జమ అవుతున్నట్లు చెబుతున్నారు. కాగా జిల్లాలో దాదాపు ఇరవై నుంచి ముప్పై మంది వరకు టీచర్లే ఈ స్టార్ రేటింగ్‌లు పొందిన వారిలో ఉన్నట్లు చెబుతున్నారు. వీరు తమకున్న పరిచయాలను అడ్డం పెట్టుకొని వేలాది మందిని ఇందులో సభ్యు లుగా చేర్పిస్తూ వారి నుంచి తమకు వచ్చే కమీషన్‌ను నగదు రూపంలో తీసుకుంటున్నారని అంటున్నారు. లక్ష రూపాయల పెట్టుబ డి పెట్టిన వారికి ప్రతినెల రూ.14,850 కమిషన్‌గా జమ అవుతున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ లావాదేవీలన్ని బ్యాంక్ అకౌంట్‌లో కా కుండా యాప్ అకౌంట్‌లో జమ అవుతుండడం అనుమానాలకు తావి స్తోంది. ఢిల్లీ కేంద్రంగా ఈ నెట్‌వర్క్ సాగినట్లు పేర్కొంటున్నారు. ఈ దందా సూత్రధారులు నకిలీ యూబిట్ కాయిన్ పేరిట ఓ ప్రత్యేక యాప్‌ను రూపొందించి దీని ద్వారా మొత్తం ఈ అక్రమ లావాదేవీల వ్యవహారం సాగించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.


యూబిట్ కాయిన్ నిర్వాహకుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ (ఫైల్)


చండీయాగం చేస్తున్న పండితులు

బాసరలో చండీయాగం

● నేడు పూర్ణాహుతి.. పూజలు

బాసర, అక్టోబర్, 11 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు ముగింపుదశకు చేరుకున్నాయి. దసరా పర్వదినం నాడు వివిధ పూజలు, అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలకు శనివారం ముగింపు పలుకుతారు. ముగింపు పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చండిహోమం పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శనివారం ఉదయం పూర్ణాహుతి నిర్వహించి అనంతరం అమ్మవారికి అభిషేక పూజలు జరుగుతాయి. అనంతం భక్తులకు దర్శనాలకు అనుమతి ఇస్తారు.

కల్లూరు గ్రామ దుర్గామాత ప్రాంగణంలో యజ్ఞం


కల్లూర్ గ్రామంలో యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కుంటాల, అక్టోబర్ 11 : కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత ప్రాంగణంలో శుక్రవారం యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్య క్రమానికి గ్రామస్తులే గాకుండా చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక వేద పండితులు ప్రకాష్‌జోషి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఇట్టి యజ్ఞ కార్యక్రమానికి మహిళలు అధికసంఖ్యలో మంగళహారతులతో హాజరై అమ్మవారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ప్రభుత్వ పథకాలను
సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలి

● అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


పౌల్ట్రీ ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

దిలావర్‌పూర్, అక్టోబరు 11 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉపాధి పొందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్‌లో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద మంజూరైన రుణంతో ఏర్పాటు చేసిన బాయిలర్ కోళ్ల ఫామ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారం చేయాలనుకునే వారికి 35 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు. గరిష్టంగా 20 లక్షల రూపాయల సబ్సిడీ పొందవచ్చన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కోళ్ల ఫారానికి 20 లక్షల రుణం మంజూరయ్యాయని చెప్పారు. అర్హులైన వాళ్లందరూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్‌గోపాల్, జనరల్ మేనేజర్ ఇండ్రస్ట్రీస్ నర్సింహారెడ్డి, జిల్లావ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంఘటితమే హిందుత్వానికి సురక్షితం


కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ శ్రేణులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న హిందూ జాగరణ్ మంచ్ అఖిల భారత సహ సంఘటనా మంత్రి పి.దేవేందర్‌రెడ్డి

భైంసా, అక్టోబరు 11 : మతోన్మాదులతో నెలకొంటున్న ప్రతికూల పరి స్థితులను అధిగమించి సురక్షితంగా ఉండేందుకు గాను హిందూవులం తా సంఘటితమై ముందుకు సాగాలని హిందూ జాగరణ్ మంచ్ అఖిల భారత సంఘటనా మంత్రి పెడబల్లె దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్ర వారం భైంసాలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగిన ఆ ర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మ త మార్పిడులు, లవ్‌జిహాద్‌లు, దాడులతో హిందువులను ఆందోళన కు గురిచేసే కుట్రపూరిత చర్యలు అధికమవుతున్నాయని పేర్కొ న్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి హిందూ ఐక్యతను విచ్ఛిన్నం చే సే కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి దుశ్చర్యల నుంచి జాగృతం పొందేందుకు హిందువులంతా చైతన్యవంతులుగా ఎదగా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్ఎస్ఎస్ శ్రేణులు హిందూ జాగృతం కోసం కంకణబద్దులు కావాలన్నారు. సమాజహితమే త మ అభిమతంగా పెట్టుకొని ఆర్ఎస్ఎస్ శ్రేణులు అన్నీ ప్రాంతాల్లో అంకితభావమైన తీరుతో ఆదర్శంగా సేవలు అందిస్తున్నాయన్నారు. ఆపదల్లోనున్న ఏ మతం వారైనా బేధాభిప్రాయాలకు తావులేకుండా ఆదుకునేందుకు, రక్షించేందుకు చర్యలు చేపట్టే ఏకైక సంస్థ అర్ఎ స్ఎస్ ఒకటేనని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు.విశిష్ట సేవలందిస్తున్న సంఘ్ శ్రేణులు హిందూ విచ్ఛిన్నకర కుట్రలను స మర్థవంతంగా తిప్పికొట్టే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆర్ఎ స్ఎస్ ఆవిర్భావించిన నాటి నుంచి ఎన్నో విపత్కర పరిస్థితులకు ఎ దురొడ్డి అచంచలమైన ఆత్మవిశ్వాసంతో పోరుబాట కొనసాగిస్తోంద న్నారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం నెలకొని ఉన్న హిందూ ప్రతికూల పరిస్థితులను అరికట్టే దిశగా పయనించాలన్నారు. ఈ సందర్భంగా ఆయుధపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జాద వ్అనిల్‌కుమార్, ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ సాధుల కృ ష్ణదాస్, ముథోల్ ఎమ్మెల్యే పవార్‌రాంరావ్ పాటిల్, మహిషా హిం దూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండెపు కాశీనాథ్‌తో పాటు పట్టణ పరిధిలోని ఆర్ఎస్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నాయి.

నా జీవితం ప్రజాసేవకే అంకితం

● మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



బెజ్జూరులో పనులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూరు, అక్టోబరు 11: ఓడినా.. గెలిచినా తాను ప్రజాసేవకే అంకితమవుతామనని మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం ఆయన సలుగు పల్లి- పెంచికలపేట మధ్య కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జీవితంపూర్తిగా ప్రజల కోసమేనని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజలకష్టాలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటానని పేర్కొన్నారు. రాబోయేరోజుల్లో రోడ్డులేని గ్రామాలను కార్యకర్తల సహకారంతో అభివృద్ధిచేసేలా చర్యలు తీసు కుంటామన్నారు. కార్యక్రమంలోనాయకులు బషరత్‌ఖాన్, వెంక న్న, సకారాం, సతీష్, శ్రీని వాస్, ఇస్తారి, హను మంతు, తిరుపతి, రవీం దర్‌గౌడ్, లక్ష్మీనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం

పెంచికలపేట: కోనేరు కుటుంబానికి కార్యకర్తలే బలమని మాజీఎమ్మెల్యే కోనేరుకోనప్ప అన్నారు. కొండపల్లి- పెంచికలపేట రోడ్డు గుంతల మయంగా మారడంతో మరమ్మతులు చేస్తున్నారు. పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు.

నియోజకవర్గంలో గెలుపోటమితో సంబంధం లేకుండా అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని అన్నారు. ఆయనవెంట నాయకులు శ్రీనివాస్, సంజీవ్, తిరుపతి, శ్రీనివాస్, భాస్కర్, కొండన్న తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్సీ దండె విఠల్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దండె విఠల్

బెజ్జూరు, అక్టోబరు 11: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. శుక్రవారం మండ లంలోని సోమిని, కుశ్నపల్లి గ్రామాల మధ్య కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైన రోడ్ల మరమ్మతుల కోసం రూ.3కోట్లు విడుదలైనట్లు తెలిపారు. అనంతరం సోమినిలో వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారు లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు హర్షద్‌హుస్సేన్, శ్రీవర్ధన్, పుష్పలత, నాహీర్ అలీ, పెంటయ్య, రాజేష్, సురేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా

● పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



మాట్లాడుతున్న ఎంపీ వంశీ వివేక్

మందమర్రి టౌన్, అక్టోబరు 11: సింగరేణిలో కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మందమర్రిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వరాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు 30 రోజులు సకల జనుల సమ్మె చేసి ఉత్పత్తిని స్థంభింపజేశారన్నారు. దీంతోనే తెలంగాణ ఏర్పాటు అయిందన్నారు. సింగరేణిలో నూతనగనులు రావాల్సిన అవసరం ఉందన్నారు. రైల్వే అధికారులను కలిసి మంచిర్యాలలో వందే భారత్ రైలును ఆపాలని, పాతరైళ్లను పునరుద్ధరించాలని కోరానన్నారు. త్వరలోఇవన్నీ అమ లు అవుతాయన్నారు. అంతకు ముందు మందమర్రి ఏరియా జీఎం ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. సమావే శంలో నాయకులుకాంపెల్లి సమ్మ య్య, దేవిభూమయ్య, సూర్యనారా యణ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో కలిసి భోజనం చేసిన ఎంపీ

పెద్దపల్లి ఎంపీ వంశీవివేక్ శుక్రవారం మందమర్రి ఏరియాలోని కేకే5గనిపై కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఉజ్వల సింగరేణి, ఉద్యోగుల పాత్ర కార్యక్రమం సందర్భంగా యాజమాన్యం ఉద్యోగులకు ఏర్పాటు చేసిన విందులో ఆయనపాల్గొన్నారు. కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, మిట్ట సూర్యనారాయణ, రాంశెట్టి నరేందర్, రంజిత్‌గౌడ్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో ఖాళీలను భర్తీ చేయాలి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సిర్పూర్(టి), అక్టోబరు 11 : మండలకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీచేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు లేక రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలన్నారు. ఆసుపత్రిని ఎవరు పట్టించుకోకపోతే పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు.



తగ్గుతున్న సేంద్రియ సాగు

● ఎడాపెడా రసాయన ఎరువుల వినియోగం
● దిగుబడి లేక ఏటా నష్టాలు ● ఆహారపదార్థాల్లో రసాయనాల అవశేషాలు

చింతలమానేపల్లి, అక్టోబరు 11: వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వినియోగం నానాటికి తగ్గిపోతోంది. రసాయన ఎరువుల వాడకం గణనీయంగా పెరిగిపోతోంది. రైతులకు భూసారంపై అవగాహన లేకపోవడంతో మార్కెట్‌లో లభించే ఎరువులను ఇష్టా రీతిన వినియోగిస్తున్నారు. ఫలితంగా అన్నదాతకు ఖర్చుతడిసి మోపెడవుతుండగా.. ఆహార ఉత్పత్తుల్లో రసాయనాల అవశేషాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది.

తగ్గిన సేంద్రియ వాడకం

జిల్లాలో పత్తి, సోయా, వరిపంటల సాగు అధికంగా ఉంది. భూసారం ఎక్కువగా ఉంటే అధిక దిగుబడి సాధ్యమవుతుంది. స్థానికంగా నల్లరేగడి భూములు 70శాతం, ఎర్ర, చౌడు తదితర నేలలు 30 శాతం వరకు ఉన్నాయి. గతంలో నిర్వహించిన భూసార పరీక్షల ఫలితాల్లో ఇక్కడ నత్రజని లోపం 80శాతం వరకు ఉన్నట్లు గుర్తించారు.

ప్రస్తుత వానా కాలం సీజన్‌లో మొత్తం 4.50లక్షల ఎకరాల్లో పంటలు సాగువుతున్నాయి. ఇందులో 3.40లక్షల ఎకరాల్లో పత్తి ఉంటుంది. ఈ పంటలో నాలుగైదు విడతలుగా యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు వినియోగిస్తున్నారు. రెండు సీజన్లలో 1.10లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వాడుతున్నారు. నత్రజని లోపం ఉంటే మొక్కలు ఎరువులు సంగ్రహించలేవు. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడివచ్చే అవకాశం ఉన్నా నాలుగైదు క్వింటాళ్లకే పరిమితం కావాల్సి ఉంటుంది. గతంలో పశువుల ఎరువు వినియోగించే వారు. ప్రస్తుతం 10శాతం మంది కూడా సేంద్రియ ఎరువులు వాడటం లేదు. ప్రభుత్వం రాయితీ ఇస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు చేరడం లేదు. సేంద్రియ సాగుపై అవగాహన సదస్సులు నిర్వ హించడం లేదు.

రైతులకు ఆరోగ్య సమస్యలు..

తెగుళ్లు, కలుపునివారణ కోసం రసాయన మందులు వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. రైతులు ఏటా ఎరువులు, పురుగు మందుల కోసం భారీగా ఖర్చు చేస్తున్నారు. రాష్ట్రంలో పురుగుల మందుల వాడకం పెరిగిందని భారతీయ వైద్య పరిశోధన మండలి, జాతీయ పోషకాహార సంస్థలు సైతం వెల్లడించాయి.

వరి, పత్తి రైతులే ఎక్కువగా పురుగుల మందులు వాడుతున్నారని పేర్కొంది. కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా వాడితే రైతులకు ఆరోగ్య సమస్యలు తప్పవు. క్యాన్సర్ బారిన పడేప్రమాదం కూడా ఉంటుంది. విచ్చలవిడిగా ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతోంది. రసాయనాల వినియోగం పెరిగితే నేల నిస్సారంగా మారుతుంది. ఫలితంగా ఏ పంట వేసినా దిగుబడి ఉండదు.

పంట మార్పిడి చేయాలి..

రామకృష్ణ, వ్యవసాయాధికారి

ఏళ్ల తరబడి ఒకేరకం పంట వేయకుండా పంట మార్పిడి విధానం పాటిస్తే ప్రయో జనం ఉంటుంది. సేంద్రియ ఎరువులు, పశువుల పేడ, వర్మికంపోస్టు, వినియోగం పెంచాలి. భూ సారం పెరిగితేనే అధిక దిగుబడి సాధ్యమవుతుంది. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

లింగ వివక్ష విడనాడాలి



అవగాహన కల్పిస్తున్న సోషల్ వర్కర్ ప్రవీణ్

వాంకిడి, అక్టోబరు 11: బాలికల పట్ల జరుగుతున్న హింస, వేధింపుల నిర్మూలనకు సమాజంలో ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఇందాని గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగవివక్ష, హింస లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో గ్రామపటేల్, మాజీవార్డు సభ్యులు శ్రీకాంత్, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ పీతాంబర్, సుకన్య, అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, గోవర్ధన్, నానయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం



మూడో బహుమతి అందుకుంటున్న జిల్లా మహిళా జట్టు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 11: రంగారెడ్డిజిల్లా తొర్రూ ర్‌లో నిర్వహించిన 53వ సీనియర్ పురుషుల, మహిళల రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాజట్టు మూడోస్థానంలో నిలిచి బ్రోంజ్ మెడల్ సాధించినట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు, ప్రధానకార్యదర్శి రమేష్ తెలిపారు. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన రమ్యను, జట్టు విజయానికి సారథ్యం వహించిన కోచ్ అరవింద్, కళ్యాణ్‌ను అసోసియేషన్ సభ్యులు రమేష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, డీడీ రమాదేవి, ఏసీఎంఓ ఉద్దవ్, జీసీడీవో శకుంతల, హెచ్ఎం జంగు, హెచ్‌డబ్ల్యూవో సాయి బాబా, కోచ్‌లు రాకేష్, విష్ణు తదితరులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి డ్యూటీమీట్‌లో మంచి ప్రదర్శన చేయాలి



ప్రతిభ కబనర్చిన పోలీసు సిబ్బందితో ఏఎస్పీ ప్రభాకర్‌రావు

ఆసిఫాబాద్, అక్టోబరు 11: ఈనెల4,5 తేదీల్లో రామగుండం కమీషనరేట్‌లో నిర్వహించిన జోనల్‌స్థాయి డ్యూటీ మీట్‌లో జిల్లానుంచి పాల్గొన్న నలుగురు ఎస్సైలు, కానిస్టేబుళ్ల మంచి ప్రతిభ కనబర్చడంతో శుక్రవారం వారికి ఏఎస్పీ ఆర్ ప్రభాకర్‌రావు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోనల్ స్థాయిలో పాల్గొన్న ఎస్సై ప్రశాంత్, ఎన్ రోహిత్, వెంటస్వామి రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీమీట్‌లో పాల్గొని జిల్లాకు పేరు తీసుకు రావాలన్నారు.

డీఎస్సీలో కొలువులు సాధించడం అభినందనీయం

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 11: ఇటీవల విడుదలైన డీఎస్సీఫలితాల్లో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని మాజీఎంపీపీ, బీజేపీ నాయకుడు అరిగెల మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఉపాధ్యాయ కొలు వులకు ఎంపికైన పలువురిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీసమాజంలో ఒక ఉద్యోగానికి వందల మంది పోటీ పడుతున్నారన్నారు. అలాంటిది వచ్చిన పోలీసు కొలువును వదులుకొని ఉపాధ్యాయ కొలువు సాధిం చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పెంటు, రాజేంద్రప్రసాద్, కార్తీక్, లింగమూర్తి పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిగా ఎంపికైన యువతిని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ మల్లికార్జున్

బియ్యం కుతకుత.. నూనె సలసల

● పండుగల ముందు ధరలు పైపైకి ● ధరల దడతో విలవిలలాడుతున్న సామాన్యులు



బెజ్జూరు, అక్టోబరు 11: తెలుగిళ్లలో పెద్ద పండగలు దసరా, దీపావళి, సంక్రాంతి వరుసగా రాబోతున్నాయి. సరిగ్గా ఈ సమయంలోనే నూనెలు, పప్పులు, బియ్యం ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పండగలు అంటేనే చకినాలు, గారెలు, బూరెలు, అరిసెలు చేసుకోవడం ఆనవాయితీ. నగరాల్లో ఉండేవారు కూడా సెలవుల్లో ఇంటికి వస్తారు. వాళ్లకు ఇష్టమైనవి చేసి పెట్టాలని ఉంటుంది. నూనె సెగలతో కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. నూనె ధర చేజారుతోంది. బియ్యం ఉడక నంటోంది. పప్పు బద్దకిస్తోంది. కొన్నాళ్లుగా పెరుగుతున్న నిత్యావసర ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు బేజారవుతున్నాయి. ప్రతినెలా నిర్వహణ ఖర్చులు భారంగా మారుతున్నాయి. ఇంటి పెద్ద కుటుంబాన్ని వెళ్లదీసేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. కొన్నాళ్లుగా పెరుగుతున్న ధరలతో షాక్‌కు గురవుతున్నారు.

అమాంతం పెరిగిన ధరలు..

వంటనూనెల ధరలకు రెక్కలొచ్చాయి. 20రోజుల వ్యవధిలోనే 20శాతానికి పైగా పెరిగాయి. సన్‌ఫ్లవర్, రైస్‌బ్రాన్, పల్లినూనె కొనలేని పరిస్థితి. ప్రతినెలా సగటున 5కిలోలు వినియోగించగా, ఇప్పుడు 3కిలోలకు తగ్గించేం దుకు చూస్తున్నామని సామాన్య ప్రజలు అంటున్నారు. పండుగల సీజన్‌లో పిండి వంటలకు నూనె వినియోగం తప్పనిసరి కావడంతో ఏం చేయాలన్న మీమాంసలో పడిపోతున్నారు. గత ఏడాది నూనెధరలు కిలోకు రూ.110 ఉండగా, ప్రస్తుతం పెరిగిన ధరలతో రూ.135కి చేరింది. పామాయిల్ గతంలో 95ఉండగా ఇప్పుడు 125కి చేరింది. పొద్దుతిరుగుడు నూనె 113నుంచి 135కు పెరిగింది. పల్లినూనె 150కి చేరింది. రైస్‌బ్రాన్ 120నుంచి 135కు పలుకుతోంది. పెరిగినకారణంగా దసరా, దీపావళి పండుగలు ఎలా చేసుకునేదని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు.

దడ పుట్టిస్తోన్న బియ్యం..

పెరుగుతున్న బియ్యం ధరలు దడ పుట్టిస్తున్నాయి. క్వింటాకు రూ.500 నుంచి వేయి వరకు పెరిగాయి. నెల వ్యవధిలో పెరుగుదల ప్రభావం చూపింది. ఐదుగురు ఉండే ఇంట్లో నెలకు కనీసం 40నుంచి 50కిలోల బియ్యం వాడుతారు. పాత సన్నబియ్యం ధరలు భారీగా పెరగడంతో దొడ్డు రకం వైపు మళ్లుతున్నారు. సన్నబియ్యం ధరలు గతేడాది క్వింటాకు రూ.5500 ఉండగా ఇప్పుడు పెరిగిన ధరలతో రూ.7000లకుపైగా చేరింది. దీంతో పేద, సామాన్యజనం సన్నబియ్యం కొందామంటేనే భయం పుట్టిస్తోంది. దీంతో పండుగ ఎలా చేసుకునేదని వాపోతున్నారు. పండుగల వేళ నూనె వాడకం అధికంగా ఉండటంతో పెరిగిన ధరల కారణంగా ఏం చేసు కునేదని వాపోతున్నారు. దీనికితోడు కూరగాయల ధరలు కూడా అమాం తం పెరగడంతో సామాన్యులపై తీవ్రప్రభావం చూపుతోంది.

ధరలు అదుపులోకి తేవాలి..

- రవళి, గృహిణి, దహెగాం



పెరిగిన నూనె, బియ్యం ధరలను అదుపులోకి తేవాలి. పండుగల వేళ ధరలు అమాంతం పెరగడంతో పేదప్రజలపై ప్రభావం చూపుతోంది. వీటికి తోడు కూరగాయల ధరలు కూడా పెరగడంతో పండగలు చేసుకోలేని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం పెరిగిన ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవాలి.



నవ దుర్గల పూజ చేస్తున్న కమిటీ సభ్యులు




రెబ్బెనలో పూజలో పాల్గొన్న మహిళలు

ఘనంగా దేవీ నవరాత్రి వేడుకలు

కాగజ్‌నగర్/రెబ్బెన, అక్టోబరు 11: కాగజ్‌నగర్ పట్టణంలో దేవీనవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతన్నాయి. వివిధ కూడళ్లలో ఏర్పాటుచేసి దుర్గామాత విగ్రహాలవద్ద పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవదుర్గలకు పూజలుచేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. రెబ్బెన ఇందిరానగర్‌లో మహంకాళి ఆలయంలో దేవినవరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ఒడిబియ్యం, ఇతరపూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తుంచివేత



పూల కోసం చెట్లను విరుస్తున్న గ్రామస్థులు

పెంచికలపేట, అక్టోబరు 11: పూలతో ప్రకృతిని పూజించే పండుగ సద్దుల బతుకమ్మ. అటువంటి బతుకమ్మను పేర్చడానికి పూల కోసం అడవి తంగేడు చెట్లకొమ్మలను ఇష్టాను సారంగా విరిచేశారు. మోట్లగూడ-లోడ్‌పల్లి వరకు సుమారు 10కిలోమీటర్ల మేరపొడవున ప్రధాన రహదారిపై ఎవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా నాటిన అడవి తంగెడచెట్లను బతుకమ్మ పూల కోసం ఇష్టానుసారంగా కొమ్మలను విరిచేశారు. వందలసంఖ్యలో చెట్లు దెబ్బతిన్నాయి. చెట్ల కొమ్మలను ఇలా ఇష్టానుసారంగా విరిచేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చిరుతపులి సంచారంతో రైతుల్లో ఆందోళన

ఇల్లంతకుంట, అక్టోబరు 11: మండలంలోని రామోజీపేట గ్రామసమీపంలో చిరుతపులి సంచరించిందనే సమాచారం రైతుల్లో ఆందోళన నెలకొంది. సోలార్ ప్లాంటు సమీపంలోని వ్యవసాయ బావుల వద్ద శుక్రవారం చిరుతపులి సంచరించి, సమీపంలోని గుట్టల వైపు వెళ్లింది. చిరుతపులి సంచారాన్ని రైతు ఒకరు తన ఫోన్‌లో వీడియో తీసి సామాజిక మాధ్యమాలలో పెట్టాడు. అటవీశాఖ అధికారులు స్పందించి చిరుతపులిని బంధించాలని రైతులు కోరుతున్నారు.

కొండగట్టు అంజన్న సేవలో హైకోర్టు జడ్జి

మల్యాల, అక్టోబరు 11: హైకోర్టు జడ్జి కార్తీక్ శుక్రవారం కొండగట్టు ఆంజనేయస్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అధికారులు శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధానర్చకులు రామకృష్ణ, ఉపప్రధానర్చకులు చిరంజీవి, మారుతీ ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు

వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 11: వినియోగదారులకు నాణ్యమైనబొగ్గును అందించాలని ఆర్కే5,6గ్రూప్ ఏజెం ట్ శ్రీధర్ అన్నారు. ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర అనే అంశంపై ఆర్కే6 గనిపై శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశిత 720మిలియన్ టన్నులబొగ్గును ఉత్పత్తి చేయా లన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, మేనేజర్ తిరుపతి, రక్షణాధికారి శ్రీనివాస్, సంక్షేమాధికారి సురేందర్, ఇతరఉద్యోగులు పాల్గొన్నారు.

దసరాకు సిద్ధం

- దస్నాపూర్ మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- రావణ దహనం చేయనున్న నాయకులు
- జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలు
- ఇంద్రాదేవికి మెస్రం వంశీయుల పూజలు
- ఏర్పాట్లు చేస్తున్నగ్రామస్థులు


జెండావిష్కరిస్తున్న మెస్రం వంశీయులు


నైవేధ్యాలు చేస్తున్న మహిళలు


రాంలీలా మైదానంలో ఏర్పాట్లు పూరిచేసిన నిర్వాహకులు

ఆదిలాబాద్అర్బన్, అక్టోబరు11:అధర్మం పై గెలిచిన ధర్మానికి ప్రతికగా శనివారం జిల్లాలో విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఊరువాడ, పల్లె, పట్టణంలో దసరా పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకో వడానికి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ దసరా మైదానంలో ప్రతియేటా నిర్వహించే రావణ దహనం కార్యక్ర మానికి మైదానాన్ని అధికార యంత్రాంగం సిద్ధం చేసింది.కాగా హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక శోభాయాత్రగా స్థానిక కన్యకపరమేశ్వరి ఆలయం నుంచి దసరా మైదానం వరకు భక్తులు ర్యాలీగా వెళ్లనున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా,ఎస్పీ గౌస్ఆలంలతో పాటు మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్లు పాల్గొని వేడుకలను ప్రారంభించనున్నారు. ఈ వేడుకలకు పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తిలకించనున్నారు. జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోనున్నారు.

● రాంలీలా మైదానంలో వేడుకలు...

దస్నాపూర్లో దసరా మైదానంలో రావణ దహన కార్యక్రమం నిర్వహించనుండగా పట్టణ జనాభా పెరగడం, దూరభారాన్ని దృష్టిలో ఉంచుకుని సనాతన హిందుఉత్సవ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలోను దసరా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా గత కొన్నేళ్లుగా ఈ మైదానంలో రావణదహన కార్యక్రమాన్ని సైతం నిర్వహించనున్నారు.

● ఇంద్రాదేవికి మెస్రం వంశీయుల దసరా పూజలు

ఇంద్రవెల్లి, అక్టోబరు 11 : ఆదివాసీల ఆరాధ్యదైవం మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయంలో శుక్రవారం మెస్రం వంశీయులు దసరా పూజలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా మెస్రం వంశీయులు ఇంద్రాదేవి ఆలయానికి తరలివచ్చి నవ ధాన్యాలతో నైవేధ్యాలు తయారు చేసి దేవికి నైవేద్యాలు సమర్పించారు. శనివారం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో దసరా పూజలు చేయనున్నట్లు నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు తెలిపారు. కాగా ఈ సందర్భంగా మెస్రం వంశం పెద్దలు విలేకరులతో మాట్లాడారు. అనవాయితీ ప్రకారం ప్రతిపండుగకు ఇంద్రాదేవి ఆలయంలో మెస్రం వంశీయులతో పాటు ఉమ్మడి జిల్లా, ఆదివాసీలు తరలివచ్చి ప్రత్యేక పూజలుచేస్తారని అన్నారు. కాని ఇంద్రాదేవి ఆలయానికి రావడానికి దారి లేక ఆలయంలో స్థలం లేక, తాగు నీటి సౌకర్యం లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి ఇంద్రాదేవి ఆలయానికి సంబంధించిన స్థలాన్ని కొలిచి హద్దులు ఏర్పాటుచేసి, పూజలకు వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశం పెద్దలు మెస్రం చిన్ను పటేల్, కోసేరావు, హనుమంత్రావు, బదిరావ్ పటేల్, షేకు తదితరులు ఉన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..


నాగపూర్లో బతుకమ్మలతో సుగుణక్క

ఉట్నూర్, అక్టోబరు11: ఉట్నూర్ మండలంలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ సంబరాలు ఆడంబరంగా జరుగుతున్నాయి. నాగపూర్ గ్రామంలోని దుర్గాదేవి మండపం వద్ద నాగపూర్ గ్రామం మహిళలు పెద్ద ఎత్తున చేరి బతుకమ్మ సంబరాలు నిర్వహించకుంటుండగా ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జీ ఆత్రంసుగుణ బతుకమ్మ ఆడి పాడారు. మహిళలతో కలిసి లయబద్ధంగా పాటలకు స్టెప్పులు వేస్తూ నృత్యాలు చేశారు.

దుర్గాదేవికి మాజీ మంత్రి దంపతుల పూజలు


దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి జోగురామన్న దంపతులు

ఆదిలాబాద్అర్బన్, అక్టోబరు11:సనాతన ధర్మంలోని పండుగల ప్రాశస్త్యాన్ని భావితరాలకు తెలియచెప్పేలా వేడుకలను జరుపుకోవాలని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పట్టణంలోని శాంతినగర్, కోలిపురలో ప్రతిష్టించిన దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం ఆయన సతీమణి రమాదేవితో కలిసి ప్రత్యేక పూజలు జరిపారు. వేద పండితుల సమక్షంలో పూజలు చేసి అమ్మవారిని కొలిచారు. నఅంతరం మహాన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజెసేలా పండుగలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇందులో ఇజ్జగిరి నారాయణ, రాజన్న, బట్టుసతీష్, నవతే శ్రీనివాస్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి


ఆహ్వాన పత్రిక అందిస్తున్న వివేకానంద యూత్ సభ్యులు

భోథ్, అక్టోబరు 11: ఈనెల 14న మండలంలోని కౌటా(బి) గ్రామంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి రావాలని కోరుతూ శుక్రవారం వివేకానంద యూత్ సభ్యులు డాక్టర్ నవీన్రెడ్డిని ఆహ్వానించారు. అంతేగాక స్థానిక ఎస్సై ప్రవీణ్తో పాటు ట్రైన్ ఎస్సైలను సైతం ఆహ్వానించారు. రక్తదాన శిబిరం విజయవంతం చేసేందుకుగాను గ్రామంలోని అన్ని యువజన సంఘాల వారు సహకరించాలని కోరుతున్నారు గ్రామంలోని యువకులంతా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడేందుకు పాటు పడాలని యువజన సంఘం అధ్యక్షులు అబ్దుల్ పిలుపు నిచ్చారు. డాక్టర్ను కలిసిన వారిలో వివేకానంద యూత్ సభ్యులు తదితరులున్నారు.

ఘనంగా ఉత్సవాలు


హోమంలో పాల్గొన్న భక్తులు

ఇంద్రవెల్లి, అక్టోబరు 11 : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం నవమిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని సార్వజనిక్ దుర్గాదేవి మండపం వద్ద వేద పండితుల వేద మంత్రల మధ్య కుంకుమార్చన పూజలతో పాటు హోమం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈనెల 13న దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి గ్రామ పటేల్ మారుతి డోంగ్రే, ప్రముఖ వ్యాపారి చింతవార్ సంతోష్, భక్తులు లకిడే కైలాస్, గంగాధర్, చింతవార్ దీపప్ తదితరులు ఉన్నారు.

నేటితో శ్రీ రాముడి రథోత్సవం పూర్తి


సోనాలలోని పురవీధులలో తిరుగుతున్న శ్రీరాముని రథోత్సవం

భోథ్, అక్టోబరు 11 : మండలంలోని సోనాల గ్రామంలో శ్రీరాముని రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదిరోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో దసరా రోజైన శనివారం ముగిసిపోనున్నాయి. తొమ్మిది రోజుల పాటు గ్రామంలో అధ్యాత్మిక వాతావరనం నెలకొంది. పగలు, రాత్రి భక్తులు అధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పగలు, రాత్రి భక్తులు అధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామాలయం కమిటీ చైర్మన్ జి.వి.రమణ ఈ ఏడాది రాములోరి రథోత్సవానికి నూతన రథాన్ని సైతం అందించడం జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన వేడుకలు తిలకించేందుకు పలు గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 11 : సనాతన హిందూ ఉత్సవ సమితి, కేఎస్ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా దసరా ఉత్సవాలను ఈనెల 12న ఆదిలాబాద్లోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు శమీ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం రావణ దహన కార్యక్రమం ఉంటుందన్నారు. దసరా ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్పీ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 11 : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెలువెత్తాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలు వాలతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఎస్పీ కేక్కట్ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎంపీ


ఎంపీకి జ్ఞాపికను అందజేస్తున్న దుర్గా కమిటీ సభ్యులు

బోథ్ అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని దుర్గామాతను శుక్రవారం ఆదిలా బాద్ జిల్లా ఎంపీ గోడం నగేష్ దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ వారు ఎంపీనీ సాదరంగా స్వాగతించి జ్ఞాపికను అందజేశారు. ఎంపీ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సహకార సంఘం చైర్మన్ కదం ప్రశాంత్, మాజీ జడ్పీటీసీ రాజు, నాయకులు ఎం.రాజేశ్వర్, సి.వెంకటేశ్లు తదితరులు ఉన్నారు.

ధ్యాన మందిర అభివృద్ధికి కృషి చేస్తాం


వ్యాపారవేత్త కాటిపల్లి వసంత్రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

తలమడుగు అక్టోబరు 11 : మండల కేంద్రంలోని శ్రీ పూలాజీ బాబా ధ్యాన మందిర అభివృద్ధికి కృషి చేస్తానని వ్యాపారవేత్త సామాజిక కార్యకర్త కాటిపల్లి వసంత్రెడ్డి అన్నారు. ధ్యాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ధ్యాన కేంద్రంలో ఏర్పాటు చేసి దాదాపు 27 సం వత్సరాలు అవుతుందన్నారు. ఇందులో గ్రామానికి చెందిన దాదాపు 200 మంది భక్తులు ప్రతిరోజు ధ్యానం చేయడం ఎంతో అభినందనీయమన్నా రు. అదే విధంగా శ్రీ పూలాజీ బాబా చేసిన ధ్యాన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. అంతేకాకుండా ధ్యాన మందిరానికి అన్ని విధాలుగా, సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గతంలో కూడా ధ్యాన మందిరానికి కావాల్సిన వస్తువుల ను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనను ధ్యానం కమిటీ సభ్యులు సన్మానించారు. ఇందులో కమిటీ అధ్యక్షులు కాటిపల్లి సురే ష్రెడ్డి, ఉపా ధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీపీ దేవన్న, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్రావు, గ్రామ పెద్ద తాటిపల్లి అశోకరెడ్డి, వ్యాపార వేత్త భగవంతురావు, కిషన్ రావు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

● ఎమ్మెల్యే అనిల్ జాదవ్


బుగ్గారంలో నృత్యాలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్జాదవ్

నేరడిగొండ, సాంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్జాదవ్ అన్నారు. మండలంలోని బుగ్గారాం(బి) గ్రామంలో దుర్గామాతను బోథ్ ఎమ్మెల్యే అనిల్జాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం తీజ్ ఉత్సవాలలో పాల్గొని మహిళలతో కలిసి నృత్యం చేశారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు భక్తి మార్గంలో నడవాలని ఆన్లైన్ కాలంలో కూడా చాలా గ్రామాలల్లో పర్యటించినప్పుడు భక్తులు పెద్దఎత్తున హాజరై స్వాగతం పలుకుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రాథోడ్సజన్, కృష్ణ, గుగ్లోత్అంబారావు, భీంరావ్, సురేందర్, బాబులాల్, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు


చెత్తను తొలిగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

నార్నూర్, అక్టోబరు 11 : విజయదశమి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ముమ్మరంగా పారిశుధ్య పనులను పంచాయతీ కార్యదర్శి మోతిరాం సిబ్బంది ద్వారా చేయించారు. సైడు కాలువలలో ఉన్న మురుగు చెత్తాచెదారాన్ని తొలగించారు. ట్రాక్టర్ ద్వారా చెత్తను చెట్లు తీసుకువెళ్లి డంపింగ్ యార్డుకు తరలించారు. అనంతరం గ్రామంలో దోమలు విజృంభించకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పంచాయతీ సిబ్బంది అంతా బ్లీచింగ్ చల్లారు. ఈ పారిశుధ్య పనుల్లో పంచాయతీ సిబ్బంది సునీల్, కిరణ్, మహారాజా తదితరులున్నారు.

19న కొమురం భీమ్ విగ్రహావిష్కరణ


విగ్రహావిష్కరణ కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్, అక్టోబరు 11: ఉట్నూర్ మండలంలోని దంతన్పల్లి తాటిగూడలో ఈనెల 19న ఆదివాసీహక్కుల ఉద్యమనేత, పోరాట వీరుడు కొమురంభీం విగ్రహావిష్కరణ నిర్వహించడం జరుగుతుందని తాటిగూడ గ్రామకమిటీ అధ్యక్షులు కోవాజాకు పటేల్ తెలిపారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై ఆదివాసుల హక్కుల రక్షణ కోసం పోరాడిన మహనీయుడు కొమురంభీం విగ్రహాలను అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 19న జరిగే భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీసంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు. ఇది ఇలా ఉండగా నార్నూర్ మండలం నాగలకొండ మర్కగూడకు చెందిన పేదగిరిజన విద్యార్థి పూసంఅశోక్ మెడికల్ సీటు సాధించినందున ఆయనకు ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఎస్పీరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, గిరిజన నాయకులు భగవంతురావు, తులసిరామ్ పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీర్వాదంతో అభివృద్ధి


ఆడే గజేందర్ను సన్మానిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ, అక్టోబరు 11: మండలంలోని కుమారి, బుగ్గారాం గ్రామాలలో కొలువైన దుర్గామాతలను బోథ్నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా గజేందర్ను దుర్గాకమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. దురాదేవి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు మనందరిపై ఉండాలని గజేందర్ కోరారు. ఆయన వెంట బోథ్ బ్లాక్ ప్రెసిడెంట్ ప్రవులరెడ్డి, బోథ్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దంపోతారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్రెడ్డి, మండల నాయకులు జనార్ధన్, సుదర్శన్, మధుకర్, మురళి గౌడ్, మందుల రమేష్, నారాయణగౌడ్, రమణ, చంద్రశేఖర్రెడ్డి, రాజుగౌడ్, రాజు యాదవ్, బ్రహ్మం, అగ్గురమేష్, ప్రవీణ్, రోహిదాస్, రాజేశ్, హెమ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తొడసం ఖట్టికి నివాళి


నివాళులర్పిస్తున్న ఆదివాసీ గిరిజనులు

ఇంద్రవెల్లి, అక్టోబరు 11 : ఆదివాసీ గిరిజనహక్కుల కోసం పోరాడి మృతి చెందిన తొడసం ఖట్టికి ఆదివాసీ గిరిజనులు ఘనంగా నివాళులర్పించారు. తుమ్మగూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం సమక ఎక్స్ రోడ్డు వద్ద ఖట్టి స్మారకార్థం ఏర్పాటు చేసిన జెండా వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ గిరిజనులు మాట్లాడుతూ ఆదివాసీల కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, తుమ్మగూడ మాజీసర్పంచ్ మడావి షేకు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సోయం వినోద్, గ్రామస్తులు కుమ్రలక్ష్మణ్, కనక గంగాజీ, ఆత్రం సురేష్, తొడసం హరామన్ పాల్గొన్నారు.

యువకులకు అవగాహన కల్పించాలి

భోథ్, అక్టోబరు 11 : మండల కేంద్రంలో వారానికి ఒకటి రెండు యువకుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆత్మహత్యల నివారణ కోసం యువజన సంఘాల వారితో సమావేశాలు, సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాలని బీజేపీ నాయకులు జక్కుల వెంకటేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎస్సై ప్రవీణ్లకు వినతిపత్రం అందించారు. యువకులు చిన్న చిన్న విషయాలకు మనోవేదనకు గురై ఆత్మహత్యల వైపు వెళుతున్నారని, ఈ నిర్ణయం సరైననది కాదని వారు పేర్కొన్నారు. యువకులలో అనేక మంది మనోవేదనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాగా మండల కేంద్రంలోయ ఉన్న మద్యం బెల్టు షాపులను గ్రామానికి దూరంగా పంపించాలని లేకుంటే మద్యానికి మత్తు పానీ యాలకు యువత బానిసలు కాకుండా చూడాలని ఆయన వాపోయారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 11 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు కనక రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వీఐ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, అష్కం గంగయ్య, సెవ్వ జగదీష్, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావ్, ఆరె నరేష్, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు గంగారెడ్డి, లక్ష్మణ్, జయంత్, దేవిదాస్, వినోద్, భీరాం, సంతోష్, బుచ్చన్న, ఆరిఫ్, రాజు పటేల్, రాజు, సాంబయ్య, ఆనంద్రావ్, అఖిలేష్, రవి పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అంకితమవ్వాలి

● ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్‌రావ్


జ్ఞాపికలు అందిస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్‌రావ్ పాటిల్

భైంసా, అక్టోబరు 11 : డీఎస్సీలో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులంతా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అంకితమవ్వాలని మోహన్‌రావ్ పాటిల్ ప్రజా ట్రస్టు చైర్మెన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్ ఆకాంక్షించారు. శుక్రవారం తమ ట్రస్టు రీడింగ్ హాల్ ద్వారా డీఎస్సీ పరీక్షకు సిద్ధమై ఉపాధ్యాయ కొలువులు సాధించిన 9 మందికి నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యోగార్థులకు అవసరమైన తోడ్పాటునిచ్చే క్రమంలోనే ట్రస్టు ద్వారా సకల సౌకర్యాలు,వసతులతో కూడిన రీడింగ్ హాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత రీడింగ్ రూమ్‌లో పరీక్షలకు సిద్ధమై పలువురు ఉద్యోగాలు సాధించడం గర్వించతగ్గ విషయమన్నారు.రానున్న రోజుల్లో ట్రస్టు రీడింగ్ హాల్‌లో పోటీ, ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఉద్యోగార్థులు రీడింగ్ హాల్ సేవలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన 9 మందికి, గ్రూప్ 4 విభాగంలో ఉద్యోగం సాధించిన ఉద్యోగికి ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా రీడింగ్ హాలు ఏర్పాటు చేసి తాము ప్రభుత్వ కొలువులు సాధించేందుకు తోడ్పాటునిచ్చిన మోహన్‌రావ్ పాటిల్ ప్రజా ట్రస్టు చైర్మెన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి బాసర అమ్మవారి చిత్ర పటాన్ని జ్ఞాపికగా అందించారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

● డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు


చెక్కులను పంపిణీ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 11 : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. జిల్లా కేంద్రం భాగ్యనగర్‌లోని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో నిర్మల్ పట్టణం సారంగాపూర్, లక్ష్మణచాంద, సోన్, మామడ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, పురపాలక సంఘం చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి, నాయకులు అప్పాల ప్రభాకర్‌లు పలువురు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ... అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది, ఆర్థికభారం భరించలేక ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో దాదాపు 38 మంది లబ్ధిదారులకు ఇరవై లక్షల రూపాయలతో సహాయం అందిందన్నారు. సరైన ఆరోగ్య అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారుల తరపున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఫ్యాక్స్‌లోన్ ద్వారా ట్రాక్టర్ మంజూరు

● పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్

భైంసారూరల్, అక్టోబరు 11 : మండలంలోని గుండెగాం గ్రామానికి చెందిన సూర్యవంశం అనసూయ బాయి అనే రైతుకు ప్యాక్స్ లోన్ ద్వారా ట్రాక్టర్‌ను మంజూరు చేయడం జరిగిం దని పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి రైతులకు ప్యాక్స్ ద్వారా అన్ని రకాల రుణాలు క్రాప్ లోన్ దీర్ఘకాలిక రుణాలు తీసుకోవచ్చన్నారు. ఈ అవ కాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిహె చ్ లస్మన్న, డైరెక్టర్లు శ్రీనివాస్, చంద్రకాంత్ రెడ్డి, సీఈవో రాజు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

కోటపల్లి, అక్టోబరు 11 : ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కొల్లూరు ఇసుక రీచ్ పాయింట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం జిల్లాలో అధికారికంగా ఇసుక రీచ్ పాయింట్లను ఏర్పాటు చేసిందని, వెబ్‌సైట్‌లో బుక్ చేసు కున్న వినియోగదారులకు నేరుగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పగలు సమయంలోనే ఇసుక రవాణా జరగాలని, రాత్రివేళ ఇసుక రవాణా చేయవద్దన్నారు.

పండుగ పూట పలు చోట్ల ఘర్షణలు

మంచిర్యాల అర్బన్, అక్టోబరు 11: జిల్లా కేంద్రంలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఘర్షణలకు పాల్పడ్డ 8 మందిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. హమాలీవాడ చర్చి సమీపంలో మహిళలు బతుకమ్మ ఆడుతుండగా అక్కడే ఉన్న శివాజీ యూత్ సభ్యులు శ్రావణ్, వంశీలపై శరత్, అనిరుద్, అఖిల్ దాడి చేశారు. సప్తగిరి కాలనీలో ప్రేమ వ్యవహారానికి సంబంధించి తోట తిరుపతి అనే వ్యక్తిపై అగ్గు మారుతీతో పాటు మరి కొందరు దాడి చేశారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి


భైంసాలో ఏఎస్పీ అవినాష్ కుమార్‌కు వినతి పత్రం అందచేస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

భైంసా, అక్టోబరు 11 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర గోదావరి నది వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లన్నింటిని చేపట్టాలని వీహెచ్‌పీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంబంధిత విషయంలో శుక్రవారం భైంసాలో వీహెచ్‌పీ ప్రతినిధులు ఏఎస్పీ అవినాష్ కుమార్, ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ విభాగ్ కార్యదర్శి తుమ్మల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల్‌వార్ వెంకటేష్, సహ కార్యదర్శి పెరుగు నవీన్‌లు మాట్లాడుతూ గోదావరి నది ఘాట్‌ల వద్ద అధ్వాన్న పరిస్థితులు నెలకొని ఉన్నయన్నారు.చెత్త,చేదారం, వ్యర్థాలు పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం ఉందన్నారు. ప్రస్తుతం దుర్గాదేవివిగ్రహాల నిమజ్జనోత్సవానికి సమయం అసన్నమైందన్నారు.బాసర గోదావరి నది వద్ద భైంసా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల విగ్రహాలతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి తీసుకవస్తారని పేర్కొన్నారు ఇలాంటి సమయంలో అక్కడనెలకొని అధ్వాన్న పరిస్థితుల మూలంగా విగ్రహాల నిమజ్జనానికి అనువైన వాతవరణం లేదన్నారు.

.అధికార యంత్రాంగం సత్వరమే స్పందించి ఘాట్ వద్ద పరిస్థితులను పూర్తిస్థాయిలో మెరుగుపరిచి దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనానికి అనువైన రీతిలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ దీపాలు, క్రేన్ వసతి కల్పించాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వీహెచ్‌పీ భైంసా నగర అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రతినిధులు రాజేందర్, రాందాస్, సుధాకర్, రాజు, సాయి, దేవిదాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత వద్ద హోమం

ముథోల్, అక్టోబరు 11 : మండలంలోని చించాల గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో అలాగే దుర్గామాత మండలం వద్ద శుక్రవారం నిర్వాహకులు హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తమ గ్రామంలోని అం దరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అష్టైశ్వ ర్యాలు సిద్ధించాలని కోరుకున్నారు.

బీజేపీ నాయకులపై కేసులు పెట్టడం సరికాదు

● కార్మికుల వేతనాలు చెల్లించాలి ● జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 11 : ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేయటం సరికాదని ఆ పార్టీ అధ్యక్షుడు కే.అంజుకుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కార్యా లయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా వారికి వేతనాలు చెల్లింపుపై నిరసన తెలుపడం ఎవరిని కించపరచడం కాదన్నారు. ప్రజలు చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతుండడం గమనించి చెత్త సేకరించి కార్యకర్తలు మున్సి పల్ కార్యాలయం ఎదుట పోసినట్టు చెప్పారు. దుర్గంధం వెదజల్లే ప్రాంతాన్ని శుభ్రం చేశామన్నారు. సమస్య తీవ్రత తెలియజేయడం వల్లనే మంత్రి జోక్యం చేసుకుని సమ్మె విరమణకు ఆదేశాలిచ్చా రన్నారు. ఈ సందర్భంగానే నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహంతో కేసులు నమోదు చేశారన్నారు. కేసులు ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు చెల్లించా లన్నారు. పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, రాచకొండసాగర్, సాదం అరవింద్, నారాయణగౌడ్, అల్లం భాస్కర్, రామోజు శ్రీనివాస్, తదితర నాయ కులు పాల్గొన్నారు.

ఫ్యాన్ల వితరణ

నర్సాపూర్(జి), అక్టోబరు 11 : మండలంలోని గొల్లమాడ గ్రామంలో నరసింహస్వామి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమత ఫౌండే షన్ చైర్మన్ సమత సుదర్శన్ నరసింహస్వామి కళ్యాణ మండపానికి రూ.5 వేల నగదు, 15 ఫ్యాన్లను గ్రామ పెద్ద సమక్షంలో అందించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి హాజరై సమత ఫౌండేషన్ చేసే సేవా కార్యక్ర మాలను అభినందించారు. కార్యక్రమంలో సమ త ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఆర్గనైజర్ సాహెబ్ రావు, అనిల్ (సీఈవో), పీఆర్‌వో క్రాంతి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్, సయ్యద్ సలీం, మక్బూల్, పి. విశ్వనాథ్, సాయినాథ్ పవర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక ఉద్యమానికి బీజేపీ మద్దతు


మాట్లాడుతున్న నాయకులు

దిలావర్‌పూర్, అక్టోబరు 11 : ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగు తున్న ఉద్యమానికి బీజేపీ మద్దతు ప్రకటిం చింది. శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. పచ్చని పంట పొలాల్లో ఇథనాల్ పరిశ్రమ నిర్మించడం భావ్యం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిశ్రమను వేరే చోటికి తరలించాలని డిమాండ్ చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు శైలేశ్వర్, కార్యకర్తలు ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్లకు సన్మానం


మార్కెట్ కమిటీ చైర్మన్లను సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 11 : ఇటీవల నూతనంగా నియమితులైన నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, సారంగాపూర్ చైర్మన్ అబ్దుల్‌హాదిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. చైర్మన్లు మర్యాదపూర్వకంగా డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరి రావును కలిశారు. శ్రీహరి రావు వారికి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పాల్గొ న్నారు.

ప్రతిభా పురస్కారాల అందజేత

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 11 : కుమ్మరి ఉద్యోగ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా శాఖ శుక్రవారం పలువురు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉద్యోగంలో చేరిన, పదన్నతులు పొందిన వారిని ఘనంగా సన్మానించింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి పరమేశ్వర్, పోతుగంటి సాయన్న, వ్యాపారస్తుడు నార్లపురం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించండి : రాధా రాథోడ్

లక్ష్మణచాంద, అక్టోబరు 11 : మండలంలోని ఆయా గ్రామాల్లో గల చెరువుల వద్ద విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో రాధా రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలో దుర్గామాత, బతుకమ్మలను నిమజ్జనం చేసే చోట జేసీబీతో శుక్రవారం పిచ్చి మొక్కలను తొలగించి దగ్గరుండి మరీ శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విజయ దశమి, బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారని, కావునా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించటం కోసం గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట ఎంపీవో అమీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

నిరుద్యోగులకు 'సోలార్'లో ఉచిత శిక్షణ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 11 : పాలిటెక్నిక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు సూర్య మిత్ర స్కిల్ డెవలప్‌మెంట్ పథకం క్రింద సోలార్‌లో ఉచిత ఉపాధి శిక్షణ నిర్మల్‌లో ఇవ్వనున్నట్టు రాజీవ్‌గాంధీ ఐటీఐ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. వివరాలకు 9908556640, 8333837632 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

మహాలక్ష్మి ఆలయ ఉత్సవ కమిటీ నియామకం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 11 : నిర్మల్ పట్టణం బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ దేవాదాయ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా కొడుకుల శ్రీకాంత్, ఎస్. ఆనంద్, మేకల మల్లేష్, ఎస్. గీతాలక్ష్మి, టి. నర్సయ్యలను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

దండేపల్లి, అక్టోబరు 11: పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. రెబ్బనపల్లి శివారులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మా ణానికి శుక్రవారం కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్ని కులాల విద్యార్థులు చదువుకోవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. సుమారు 4వేల మంది విద్యార్థులు చదువుకునేలా వసతి గృహంతోపాటు పాఠశాల నిర్మాణం చేస్తామన్నారు. గత ప్రభుత్వం నాసిరకంతో గూడెం ఎత్తిపోతల పథకం నిర్మించడంతో పైపులైన్ పగిలి రైతులు సాగునీరు అందక ఇబ్బందులు పడారన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాలలోనే పునాది పడుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 22 ఎకరాల 15 గుంటల స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం నిర్మిస్తున్నామ న్నారు. పాఠశాల భవనాలను త్వరగా చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం వరకు భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొం టామన్నారు. రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, డీసీసీ అధ్యక్షు రాలు సురేఖ, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చందు. డీఆర్‌డీఏ కిషన్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, మాజీ జడ్పీటీసీ గడ్డం నాగరాణి,త్రిమూర్తి, మాజీ సర్పంచు కందుల పాల్గొన్నారు.

చెన్నూరు: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం చెన్నూరు మండలంలోని సోమనపల్లిలో ప్రభుత్వం మంజూరు చేసిన సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాల నిర్మాణానికి కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే గడ్డం వివేకానందతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎంపీ మాట్లాడుతూ గురు కుల పాఠశాలల అభివృద్ధిపై ప్రభు త్వం చర్యలు తీసుకొంటుం దన్నారు. సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనానికి శంకుస్థాపన చేశామని, ఇందుకోసం 24 ఎకరాల భూమిని కేటాయిం చామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశా లల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి, మరమ్మతు కార్య క్రమాలను చేపట్టి ప్రతీ పాఠ శాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాల, అద నపు తరగతి గదులు, ప్రహారీ, ఇతర సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో కుల, మత, వర్గ విభేదాలు లేకుండా సమానమైన విద్య అందిస్తామన్నారు.

విజయదశమికి ఏర్పాట్లు

● నేడు దసరా ● జిల్లా వ్యాప్తంగా శమీ పూజలు, రాంలీల కార్యక్రమాలు

ఆసిఫాబాద్, అక్టోబరు 11: విజయానికి సూచికగా జరుపుకునే పండుగే విజయదశమి. విజయదశమి చాలా విశిష్టమైన రోజు. విజయదశమి అంటే విజయాలను కలుగచేసే దశమి అని అర్థం. చెడు మీద మంచి విజయం సాధించినందుకు గుర్తుగా మనం విజయదశమి పండుగను జరుపుకుంటాం. విజయదశమి రోజున ప్రారంభించే ఏ పనిఅయినా అఖండ విజయం సాధిస్తుందని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. అశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని నవమి వరకు దేవీ నవరాత్రులు జరుపుకుంటాం. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ రూపాల్లో అలంకరించి అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు. ఆశ్వయుజ మాసం నుంచి వర్షరుతువు వెళ్లి శరద్ రుతువు ప్రవేశిస్తుంది. కనుక ఈ నవరాత్రులను శరన్నవరాత్రులు అని కూడా అంటారు. దేవీ నవరాత్రులలో పదవరోజు విజయదశమి.

ఆసిఫాబాద్‌లో పెద్దవాగు నదీ తీరాన..

జిల్లాలో దసరా ఉత్సవాలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్ లో పెద్దవాగు నదీతీరాన ఏర్పాట్లను ఉత్సవసమితి ఆధ్వర్యంలో పూర్తిచేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో విజయదశమి ఉత్సవాలతోపాటు రావణదహన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు కాగజ్‌నగర్ పట్టణంలో త్రిశూల్‌పహాడ్, శివమల్లన్న ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా సిర్పూర్(టి), కౌటాల, చింతలమానెపల్లి,బెజ్జూరు,దహెగాం,రెబ్బెన,వాంకిడి, కెరమెరి, తిర్యాణి మండలాల్లో సైతం రాంలీలకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

సిర్పూర్(టి):మండలకేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. దసరా పండుగ రోజున ఊరేగించే రథాన్ని అన్ని హంగులతో అలంకరించారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు హనుమంతు, అర్చకుడు సత్యనారాయణ తెలిపారు.



కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్, అక్టోబరు 11: సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఏరియాలోని కేకే5 గనిపై ఉజ్వలసింగరేణి ఉద్యోగుల పాత్ర కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియో జకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో నీటిసమస్య రాకుండా వందకోట్లు మంజూరు చేసి తాగునీటి సమస్య తీర్చనున్న ట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సింగరేణిపై ప్రత్యేకదృష్టి సారించారని, పండుగపూట కార్మికు లంతా ఒకేచోట కలసి సామూహిక భోజనం చేసేలా వారికి విందును కూడా ఏర్పాటు చేయిం చారన్నారు. కంపెనీ స్థితిగతులు, సాధిస్తున్న ఉత్పత్తి, రవాణా, నష్టాలు, లాభాలపై డీజీఎం ఐఈడీ రాజన్న వివరిం చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఐఎన్టీయూసీ నాయకులు కూడా ఆయనను సన్మానించారు. కార్యక్ర మంలో మాజీఎమ్మెల్యే నల్లాల ఓదెలు, అధికారుల సం ఘం అధ్యక్షుడు రమేష్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, కేకే1 గ్రూపు ఏజెంట్ రాందాస్, గనిమేనేజర్ ప్రవీణ్, సంక్షేమాధికారి ఎం కార్తీక్, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి

భీమారం(జైపూర్): కార్మికులు, అధికారులు అనే తేడా లేకుండా సమష్టి కృషితో సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం జైపూర్‌లోని ఎస్టీపీపీలో ఉజ్వల సింగరేణి-ఉద్యోగులపాత్ర కార్యక్రమా నికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ సంస్థ అయినా కాలానుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళితే ఆసంస్థకు మనుగడ ఉంటుం దన్నారు. సింగ రేణి కూడా పోటీ ప్రపంచన్ని తట్టుకుంటూ థర్మల్, సోలార్, ఫ్లోటింగ్ సోలార్ వంటి రంగాల్లో అడుగుపెడుతూ భవిష్యత్ ప్రణాళి కలను రచిస్తోందన్నారు. స్థానిక నిరు ద్యోగులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుం టేనే ఉద్యోగావకాశాలు పెరుగతాయన్నారు. సింగరేణి చరిత్రలో కాంట్రాక్టు కార్మికులకు లాభాలవాటా ఇవ్వడం మొదటిసారి అని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్‌రావు, ఏఐటీ యూసీ రాష్ట్రఅధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులకు విందు

జైపూర్‌లోని ఇందారం ఐకే1ఏ గని, ఓసీపీల్లో శుక్ర వారం కార్మికులకు సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన విందుకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జీఎం సంజీవరెడ్డి, ఏఐటీయూసీ ప్రెసిడెంట్ సీతారా మయ్య, బాజీసైదా, అధికారులు రెడ్డి, వెంకటేశ్వర్లు, రవికుమార్, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.



దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరపున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-293307,
RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS TELUGU